వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

### నేడే రాయచోటి గాలివీడు మండలాల్లో
# నారా భువనేశ్వరి పర్యటన



రాయచోటి, మార్చి 19, ప్రభాత వార్త :

రాయచోటి నియోజకవర్గం గాలివీడు రాయచోటి మండలాల్లో నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి బుధవారం పర్యటించనున్నారు. గాలివీడు మండలం ఎగువగొట్టివీడులో బాధిత కుటుంబాన్ని పరామర్శించి చెక్కులు పంపిణీ చేస్తారు. మధ్యాహ్నం రాయచోటి పట్టణం రాజుల కాలనీలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తారు. అనంతరం 21,22వ తేదీల్లో బద్వేల్‌లో పర్యటన చేస్తారు. 21వ తేదీ తిరుమల దర్శనం చేసుకొని సాయంత్రానికి పోరుమామిళ్ల చేరుకోనున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన గూడూరుకు వెళ్తారు.

# కబ్జా నుండి ప్రభుత్వ భూమి విడుదల

**వార్తకు స్పందన**



సిద్దవటం, మార్చి 19, ప్రభాతవార్త:

విలువైన ప్రభుత్వ భూమి కబ్జా అనే వార్తా కథనం మంగళవారం ప్రచురణ కావడంతో స్పందించిన రెవెన్యూ అధికారులు విలువైన ప్రభుత్వ భూములను కబ్జా నుండి విడిపించడం జరుగింది. ఎవరైన ప్రభుత్వ భూములను కబ్జా చేసినట్లయితే వారిపై చట్టపరంగా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని రెవెన్యూ అధికారులు హెచ్చరిచడం జరిగింది. ప్రభుత్వ భూములు అక్రమనకు జరుగుతన్న విషయం తమ దృష్టికి తీసుకొస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని గ్రామ రెవెన్యూ అధికారి రేణుక తెలపడం జరిగింది

# ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

### - జిల్లాలోని పలు ప్రాంతాల్లో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసుల కవాతు
### - జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్



కడప క్రైం, మార్చి 19, ప్రభాతవార్త: ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి జిల్లాలోని పలు ప్రాంతాల్లో పోలీసులు కవాతు నిర్వహించారని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున కేంద్ర సాయుధ బలగాలతో కలిసి జిల్లా పోలీసులు ప్రజలలో భరోసా కల్పించేందుకు ఎటువంటి అల్లర్లు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా శాంతిభద్రతలను కాపాడడానికి కేంద్ర సాయుధ బలగాల పోలీసులతో కవాతు నిర్వహించారన్నారు. ఎన్నికలలో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా దానికి జిల్లా పోలీసు యంత్రాంగం సహకారం ఎల్లవేళలా ఉంటుందని ఎస్పీ తెలిపారు.




# బుల్లెట్ బైకుల చోరీ ముఠా అరెస్టు

### - రూ.8లక్షల ఖరీదైన ఆరు బైకులు సీజ్- జల్సాలకు అలవాటుపడి బైకులు చోరీ చేశారు : సిఐ

మదనపల్లెక్రైం, మార్చి 19 ప్రభాతవార్త :

బుల్లెట్ బైకులు చోరీ చేస్తున్న దొంగల ముఠాను మదనపల్లె పోలీసులు అరెస్టు చేశారు. దొంగల ముఠా అరెస్టుకు సంబంధించి మదనపల్లె రెండవ పట్టణ సిఐ యువరాజు, ఎస్ఐ వెంకటసుబ్బయ్య, ఇనయతుల్లాలు మంగళశారం విలేకర్లకు తెలిపిన వివరాలిలావున్నాయి. పట్టణంలోని ఈనెల 4న బుల్లెట్ బైక్ చోరీపై ఫిర్యాదు అందిందన్నారు. వెంటనే స్పందించి కేసు నమోదు చేసి నాలుగు బృందాలతో గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ క్రమంలోనే నిందితులు పలమనేరుకు చెందిన స్కూటర్ మెకానిక్ జావీద్ ముజంబల్, పఠాన్ ఇర్ఫాన్‌ఖాన్, అక్బర్‌హుస్సేన్, తంబళ్లపల్లె, పిటిఎంకు చెందిన బాలు(21)తో కలసి ముఠాలో ఐదుగురు యువకులు ఒక గ్యాంగ్‌గా ఏర్పడి పలమనేరు, మదనపల్లె ప్రాంతాలలో బుల్లెట్‌బైక్‌లను చోరీ చేసి తీసుకెళ్లి పొరుగు జిల్లాలో విక్రయించేవారన్నారు. చోరీ చేసిన బైకులను మదనపల్లె, కదిరి, చిత్తూరు జాతీయ రహదారిలోని ఇసుకనూతనపల్లె వద్ద దొంగల ముఠా బైకులతో ఉన్నట్లు అందిన పక్క సమాచారంతో తనతో పాటు ఎస్ఐలు సిబ్బంది వెంటనే వెళ్లి నిందితులను పట్టుకొన్నట్లు చెప్పారు.



పట్టుబడిన దొంగల ముఠా వద్ద నుంచి సుమారు రూ.8లక్షలకు పైగా ఖరీదైన ఆరు (రాయల్‌ఇన్‌పీల్డ్) బుల్లెట్ బైకులను స్వాధీనంచేసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించి బైక్‌లు సీజ్ చేశామన్నారు. పట్టుబడిన వారిని విచారించి నిందితులు నేరం అంగీకరించడంతో అరెస్టు చేశామని తెలిపారు. వీరంతా జల్సాలకు అలవాటు పడి చిన్న వయసులోనే చోరీలకు పాల్పడుతున్నారని తల్లిదండ్రులు పిల్లల పట్ల తగు జాగ్రత్తలు వహించాలని సూచించారు. నిందితులను పట్టుకోవడానికి ప్రతిభ చూపిన ఎస్ఐలు వెంకటసుబ్బయ్య, ఇనయతుల్లాలతో పాటు సిబ్బంది శంకర్, ప్రసాద్ భద్ర, శివను అభినందించడం జరిగిందని సిఐ యువరాజ్ తెలిపారు.

### జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమాలని
# కట్టుదిట్టంగా అమలు చేస్తున్నాం

### - సివిజల్ యాప్‌లో వచ్చే ఫిర్యాదులపై తక్షణం స్పందించాలి

రాయచోటి, మార్చి 19, ప్రభాత వార్త :

ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరించి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమాలని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. మంగళవారం సాయంత్రం విజయవాడలోని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుండి సార్వత్రిక ఎన్నిలకు నోటిఫికేషన్ జారీ అయిన ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా ప్రభుత్వ, ప్రయివేటు భవనాలు, వాణిజ్య స్థలాల్లో రాజకీయ ప్రకటనలు, గోడ రాతలు, జెండాలు, పోస్టర్లు, పెద్ద పెద్ద హోర్డింగ్స్, కటౌట్స్ తొలగింపులకు తీసుకోవాల్సిన చర్యలు, స్టాటిక్ సర్వైవలెన్స్ టీంల పనితీరు, పోలింగ్ పర్సన్స్ రాండమైజేషన్ డ్రై రన్, ప్రథమ శిక్షణ, ఈవీఎంల మొదటి రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ, సి విజిల్ యాప్ ఫిర్యాదుల పరిష్కారం తదితర అంశాలలో జిల్లా ఎన్నికల అధికారులతో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి పలు అంశాలలో దిశా నిర్ధేశం చేశారు. రాయచోటి కలెక్టరేట్‌లోని మినీ



వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్, జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ రంగ సంస్థల ప్రాంగణాల్లో, వాణిజ్య స్థలాల్లో ఎటువంటి రాజకీయ ప్రకటనలు, హోర్డింగ్‌లు, పోస్టర్లు, బ్యానర్లను అనుమతించవద్దని, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో వున్నందున నూతన అనుమతులు ఏ మాత్రం ఇవ్వరాదన్నారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాలను దృష్టిలో ఉంచుకొని బోర్డర్ చెక్ పోస్టుల్లో వెబ్ కాస్టింగ్ ద్వారా తగు పర్యవేక్షణ చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్షేత్ర స్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలుపరచడం, ఎలక్ట్రానిక్ సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను విస్తృత స్థాయిలో వినియోగించుకోవాలని చెప్పారు. సి విజిల్ ద్వారా అందే ఫిర్యాదులపై తక్షణం స్పందించి సకాలంలో పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ ఎన్నికల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా అధికారంలోకి వస్తేనే అభివృద్ధి

### ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్‌అహ్మద్

మదనపల్లె, మార్చి 19 ప్రభాతవార్త : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపొంది మళ్ళీ అధికారంలోకి వస్తేనే సంక్షేమ పథకాలు యదావిధిగా కొనసాగడమే కాకుండా అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్‌అహ్మద్ తెలిపారు. మంగళవారం ఆయన పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి నాయకులతో చర్చించి సహకరించాల్సిందిగా కోరారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పేరుతో పేదలకు సంక్షేమ పథకాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మళ్ళీ వైకాపాను ఆదరించి గెలిపిస్తే నిరుపేదలకు సంక్షేమ పథకాలు యదావిధిగా కొనసాగుతాయన్నారు. త్వరలోనే మదనపల్లె నియోజకవర్గంలో ముఖ్యమంత్రిచే బస్సుయాత్ర కూడా చేపట్టడం జరుగుతుందన్నారు. అనంతరం నీరుగట్టువారిపల్లెలోని బండిమనోహర్ జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్‌కట్ చేశారు. ఈశ్వరమ్మ కాలనీ వైస్ సర్పంచ్ అక్బర్ నివాసగృహానికి వెళ్ళి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ కరుణాకర్‌రెడ్డి, జడ్పిటిసి ఉదయ్‌కుమార్, వైస్‌ఛైర్మెన్ జింకా చలపతి, సర్పంచ్ శరత్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### రాజంపేట తెలుగుదేశం
# అసెంబ్లీ అభ్యర్థిగా జగన్ రాజు ?

రాజంపేట అర్బన్ ,మార్చి 19 ప్రభాతవార్త

రాజంపేట అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా చమర్తి జగన్మోహన్ రాజు ను పార్టీ అధిష్టానం నిర్ణయించినట్లు అత్యంత విశ్వశనీయ వర్గాల ద్వారా తెలిసింది. దీనికి సంబంధించి అధిష్టానం అధికారికంగా నేడో ,రేపు ప్రకటించే అవకాశం ఉందని ఆ వర్గాలు తెలిపాయి. అభ్యర్థి ఎంపిక విషయంలో పార్టీ నేత చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సుదీర్ఘంగా చర్చలు చెప్పినట్లు సమాచారం. టికెట్ రేసులో జగన్మోహన్ రాజు అసెంబ్లీ ఇంచార్జ్ బత్యాల చంగల్రాయుడు, చైర్మన్ పోలి వెంకటసుబ్బారెడ్డి ల ల మధ్య హోరాహోరిగా పోరు సాగింది. కొద్దిరోజుల క్రితమే చంద్రబాబు నాయుడు స్వయంగా బత్యాలతో చర్చించారు. నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి గెలుపే ప్రామాణికంగా ఎంపిక చేస్తామని చెప్పినట్లు సమాచారం. పార్టీ ప్రకటించిన అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని చంద్రబాబు సూచించినట్లు సమాచారం. అలాగే సోమవారం రాత్రి పోలి సుబ్బారెడ్డితో పార్టీ అధినేత చంద్రబాబు చర్చించినట్టు తెలిసింది. పార్టీకి కష్టపడి చూడాలని , సముచిత స్థానం కల్పిస్తామని సుబ్బారెడ్డి కి హామీ ఇచ్చినట్టు తెలిసింది. క్షత్రియ



సామాజిక వర్గం ఓట్ బ్యాంకు అటు రాజంపేట లోను ఇటు రైల్వే కోడూరు నియోజకవర్గాలలో ఉన్న నేపద్యంలో జగన్ రాజు వైపు బాబు మొగ్గు చూపినట్టు సమాచారం. సుబ్బారెడ్డి తో పాటు చర్చల్లో రాయచోటి అసెంబ్లీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కూడా ఉన్నట్టు తెలిసింది. పార్టీ అంతర్గత సర్వే, సామాజిక సమీకరణలు, ఇవిఆర్ఎస్ సర్వే ఆధారంగా జగన్ రాజు అభ్యర్థిత్వానికి గ్రీన్ సిగ్నల్ లభించినట్లు సమాచారం. ప్రధానంగా సర్వేలో జగన్ రాజు వైపే ప్రజలు మొగ్గు చూపినట్లు తెలిసింది. దీనికి తోడు టిడిపి- జనసేన - బిజెపి పొత్తుకు తోడు క్షత్రియ సామాజిక వర్గం ఓటు బ్యాంకు తోడైతే గెలుపు సులువు అవుతుందని బాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

### 27 నుండి ఇడుపులపాయ నుండి ఇచ్చాపురం వరకు
# జగన్ బస్సు యాత్ర
### 27న సాయంత్రం ప్రొద్దుటూరులో సీఎం జగన్ బహిరంగ సభ
### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వెల్లడి

ప్రొద్దుటూరు, మార్చి 19, ప్రభాతవార్త: రాష్ట్రంలో మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఈ నెల 27న ఇడుపులపాయ నుండి ఇచ్చాపురం వరకు చేపట్టిన బస్సు యాత్రలోభాగంగా అదేరోజు సాయంత్రం ప్రొద్దుటూరులో బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నట్లు ఆ సభలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి హాజరు అవుతారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వెల్లడించారు.



## రూ.58వేల కర్నాటకమద్యం సీజ్ నిందితుడు అరెస్టు



రామసముద్రం, మార్చి 19 ప్రభాతవార్త : కర్నాటక మద్యం అక్రమంగా తరలిస్తున్న నిందుతున్ని పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు అయిన నిందితున్ని నుంచి రూ.58వేలు విలువ గల కర్నాటక మద్యం ప్యాకెట్లు సీజ్ చేసి నిందితున్ని అరెస్టుకు చేసినట్లు మదనపల్లె రూరల్ సిఐ సద్గురుడు, ఎస్ఐ చంద్రశేఖర్‌లు తెలిపారు. వారికథనం మేరకువివరాలిలా వున్నాయి. పుంగనూరు మండలం అలజనేరు గ్రామంలో ఉండే మారప్పగారి సుబ్రహ్మణ్యం(32) కర్నాటక రాష్ట్రం నుంచి అక్రమంగా 768కర్నాటక మద్యం ప్యాకెట్లను అమ్మకానికి అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. వెంటనే తనతోపాటు ఎస్ఐ చంద్రశేఖర్ సిబ్బందితో వెళ్లి సోదాలు చేసి వారి నుంచి విలువైన కర్నాటక మద్యం ప్యాకెట్లును సీజ్ చేసి నిందితున్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారణ అనంతరం తనపై కేసు నమోదు చేసి అరెస్టు చేశామని సిఐ తెలిపారు.

## ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ




రామాపురం, మార్చి 19, ప్రభాతవార్త: ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దారు శ్రీనివాసులు, ఎంపీడీవో ప్రభాకర్ వెలుగు ఏపీఎం దేవసేనలు అన్నారు. మండల కేంద్రమైన రామాపురంలో మంగళవారం వెలుగు కార్యాలయంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వెలుగు కార్యాలయం నుంచి మూడు రోడ్ల కూడలి వరకు ఓటు హక్కు వినియోగంపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఎంటీమధుకర్,మండలయాంకర్‌వెంకటరామిరెడ్డి,ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పద్మజ, సుజాత, హుసేనమ్మలు, అనిమేటర్లు, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం నిర్వాహకులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## వ్యవసాయ పంపు మోటారు వద్ద అన్నదమ్ములు ఘర్షణ - నలుగురిపై కేసు నమోదు

రామాపురం, మార్చి 19, ప్రభాతవార్త: మండలంలోని చిట్లూరు పంచాయతీ మజ్జివాండ్లపల్లికి చెందిన రైతులు రామచంద్రారెడ్డి ఆయన కుమారుడు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి ఆయన కుమారుడు పవన్‌కుమార్‌రెడ్డి మంగళవారం వ్యవసాయ పొలం పంపు సెట్టు వద్ద వంతుల విషయంలో ఘర్షణ పడ్డారు.ఈ ఘర్షణలో నలుగురికి గాయాలైనట్లు ఏఎస్సై శ్రీనివాసశర్మ తెలిపారు. ఈ ఘర్షణలో నలుగురికి తీవ్ర గాయాలు కాగా వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై శ్రీనివాసశర్మ తెలిపారు.

## పోలింగ్ బూతులను పరిశీలించిన జేసీ గణేష్‌కుమార్



పెండ్లిమర్రి, మార్చి 19, ప్రభాతవార్త: మండలంలోని ఇసుకపల్లె పంచాయతీలోని పాతసంగటిపల్లెను మంగళవారం జాయింట్ కలెక్టర్ గణేష్‌కుమార్ పోలింగ్ బూతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పించాలన్నారు. అలాగే సమస్యలు రాకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ జరగాలన్నారు. పోలింగ్ బూతుల వద్ద ఎలాంటి ఘర్షణలకు తావుండ రాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు చంద్రశేఖర్ వర్మ, ఆర్ఐ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## 37వ డివిజన్‌లో బాబూ ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ



కడప వైద్యవిభాగం, మార్చి 19, ప్రభాతవార్త: కడప నగరంలోని 37వ డివిజన్ గంగమ్మ గుడి నుంచి కడప నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డప్పగారి మాధవిరెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా బాబూ ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువరాజ్, జాకీర్, మన్సూర్, అప్సర్‌ఖాన్, గంగిశెట్టి, వెంకటేశ్వర్లు, రమణ, పాలంపల్లి సుబ్బారెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత రక్త దాతలు కావాలి



కడప వైద్యవిభాగం, మార్చి 19, ప్రభాతవార్త: ప్రతి ఒక్క ఆరోగ్యవంతులు 3 నెలలకు ఒక సారి రక్తదానం చేయడానికి ముందుకు రావాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిటీ మాజీ సభ్యులు ఆమూరి బాలదాసు అన్నారు. మంగళవారం దంత వైద్యులు డా.ఎస్ఎండీ ఆరీఫ్ చేతుల మీదుగా రక్తదాన ప్రచార పోస్టర్లను వారు విడుదల చేశారు. ప్రస్తుత వేసవి కాలంలో యువత రక్త కొరత లేకుండా రక్తదానాలు చేసి రక్తదాతలుగా పేరు తెచ్చుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సీనియర్ సభ్యులు రాయల్ అబ్దుల్ కరీముల్లా, ఎదిరిస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాగళం సభ భద్రతా వైఫల్యం విచారణ చేపట్టాలి - మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి



రాయచోటిటౌన్, మార్చి 19, ప్రభాత వార్త : దేశ ప్రధాని నరేంద్రమోదీ హాజరైన చిలకలూరిపేట బొప్పాడి ప్రజాగళం సభ భద్రతలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు ఉన్నతాధికారులపై ఛీఫ్ ఎలక్షన్ కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాయచోటి పట్టణం మండిపల్లి భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లక్షలాదిది మంది జనం తోసుకొస్తుంటే నియంత్రించాల్సిన పోలీసులు చోద్యం చూడటం దేనికి సంకేతం అని ప్రశ్నించారు.ఈ అరాచక పాలనకు అంతం పలుకుదామని ప్రధాని పిలుపునిచ్చారని ఆయన తెలిపారు.

## మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి లక్ష్మీప్రసాద్‌రెడ్డిల జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం



రాయచోటిటౌన్, మార్చి 19, ప్రభాత వార్త : రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రరెడ్డి, మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డిల జన్మదినం సందర్భంగా మంగళవారం రాయచోటి పట్టణంలోని దీపా బ్లడ్ ప్రమోటర్ సయ్యద్ మైనుద్దీన్, పదిలం శివ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదానం శిబిరం నందు మండిపల్లి సోదరులు మండిపల్లి లక్ష్మణ్ స్వచ్ఛంధంగా రక్తదానం చేశారు. అనంతరం మండిపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ మనం రక్తదానం చేస్తున్నామంటే మరొక్కరి ప్రాణాలు కాపాడిన వారమవుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్, బిందురెడ్డి, జయరామ్‌రెడ్డి, శివారెడ్డి, దేవా, చిన్న, పదిలం శివ, కొండారెడ్డి, నంద యాదవ్, మద్దిరాల అనీల్, మండిపల్లి కుటుంబ అభిమానులు, రక్తదాతలు, రక్తనిధి సిబ్బంది పాల్గొన్నారు.

## జగన్‌కు మరో అవకాశం ఇవ్వండి



మరింత మెరుగైన పాలన.. మరింత మేలు అందుతుందిపెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి

పీలేరు, మార్చి 19 ప్రభాతవార్తః ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నింటిని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చి మాటమీద నిలబడిన వ్యక్తిగా పేరొందారని పీలేరు, కేవీ.పల్లె మండలాల ఎన్నికల ఇన్‌చార్జ్ పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కేవీ.పల్లె మండలం వపంచాయతీ నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు గత 2014 ఎన్నికలలో ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి నెరవేర్చక మాట తప్పిన నాయకుడిగా పేరొందారన్నారు. జగన్‌ను మళ్లీ సీఎం అయ్యేందుకు ఆశీర్వదించాలని కోరారు. చంద్రబాబుకు ప్రజాదరణ లేకనే అందరితో పొత్తు పెట్టుకుంటున్నారని దమ్ముంటే ఎన్నికల బరిలోకి దిగాలన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు చక్రదర్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## డీఎస్సీ పరీక్ష వాయిదా వేయాలి

కడప వైద్యవిభాగం, మార్చి 19, ప్రభాతవార్త: ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అయినందున ఉపాధ్యాయ డీఎస్సీ పరీక్ష వాయిదా వేయాలని పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగాయన రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు లేఖ రాసినట్లు తెలిపారు.

## వైభవంగా గట్టు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

రామసముద్రం, మార్చి 19 ప్రభాతవార్త : మండలంలోని చెంబకూరు గ్రామం నందు ఘనంగాశ్రీగట్టువెంకటేశ్వరస్వామివార్షిక బ్రహ్మోత్స వాలు మొదలయ్యాయి. మొదటిరోజు ఆలయ ప్రధాన అర్చకులు స్వామివారిని సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొల్పి అభిషేకాలు నిర్వహించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు

## టీడీపీ రాష్ట్రష కార్యనిర్వాహక కార్యదర్శిగా సుగవాసి ప్రసాద్ బాబు



రాయచోటి గ్రామీణ, మార్చి 19, ప్రభాతవార్త: మాజీ ఎమ్మెల్యే మాజీ ఎంపీ సుగవాసి పాలకొండ రాయుడు కుమారుడు టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టీడీపీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబును తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమిస్తూ మంగళవారం టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు.తన వంతు శక్తి వంచన లేకుండా పార్టీ విజయానికి కృషి చేస్తానని తెలిపారు.

## జడ్పీ హైస్కూల్లో పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎస్సై ఎస్‌కేఎం హుసేన్



సుండుపల్లె, మార్చి 19, ప్రభాతవార్త: మండలంలో స్థానిక జడ్పీ హెచ్ఎస్ హైస్కూల్ జి.కె.రాచపల్లి హైస్కూలు పరీక్ష కేంద్రాన్ని ఎస్సై ఎస్‌కేఎం హుసేన్ మరియు సిబ్బంది తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీసులను నియమించామని పరీక్ష కేంద్రం వద్దకు ఎవరూ రాకూడదని వచ్చిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పేదలకుఅన్యాయం చేస్తేసహించం సిపిఐ

గోపవరం,మార్చి 19 ప్రభాతవార్త; ఇళ్లు లేని నిరు పేదలకు అన్యాయం చేస్తే సహించేది లేదని సిపిఐ మండల భూ పోరాట కమిటీ కన్వీనర్ పివీ రమణ అన్నారు.స్దానిక తాహశీల్దారు కార్యాలయం ఆవరణంలో మంగ్లవారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈ కార్యక్రమంలో ఆపార్టీ కార్యదరి ్శ పెంచలయ్య బికెఎంయు మండల కార్యదర్శి ఖాదర్‌బాషా నాయకులు బండి అనిల్ కుమార్ భూ పోరాట కమిటీ సభ్యులు కిరణ్ నరసింహ ప్రతాప్ ఓబులమ్మ లక్షుమ్మ వెంకటయ్య ప్రభాకర్ నాగరాజ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోండి

లక్కిరెడ్డిపల్లె,మార్చి 19,ప్రభాతవార్త: ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ న్యూడల్ ఆఫీసర్ కుమారస్వామి పేర్కొన్నారు.ఓటర్ల పై అవగాహన కార్యక్రమంలో మంగళవారం స్థానిక తాహసీల్దార్ కార్యలయం నుంచి ర్యాలీ నిర్వహించి మూడు రోడ్ల కోడలిలో మానవాహారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని ఓటు హక్కు పై ఓటర్లకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.ఓటు ప్రజా స్వామ్యంలో పౌరుని హక్కు ఒక ఓటు ప్రజా స్వామ్యాన్ని నిలబెడుతుందని ఆయన అన్నారు.18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసేకోవచ్చుని బిఎల్వోలకు బిఎల్ వారికి అవగాహన కల్పించాలన్నారు,ఓటు ఆన్లైన్లో నమోదు చేసుకోవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడీవో వెంకటరామిరెడ్డి ఎపిఎం నిరంజన్ డిటి రెడ్డి అన్న అంగన్వాడి సూపర్వైజర్లు ఆశ వర్కర్లు మహిళా సంఘాలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

సుండుపల్లె, మార్చి 19, ప్రభాతవార్త: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది వజ్రాయుధం లాంటిదని దానిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండల ఎంపీడీవో అధికారి అమర్‌నాథ్, సుండుపల్లె 2వ ఎస్సై లక్ష్మయ్య, తహసీల్దారు జరీనాలు పేర్కొన్నారు.

## పౌష్టికాహారంతోనే ఆరోగ్యం-పిడి లక్ష్మి

ముద్దనూరు, మార్చి 19, ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పథక సంచాలకులు లక్ష్మి అన్నారు. ముంగళవారం ముద్దనూరు ఐసీడీఎస్ కార్యాలయాన్నిఆమె పరిశీలించారు. పోషకాహార పక్షోత్స వాల్లో భాగంగా ఏర్పాటుచేసి ఫుడ్ స్టాల్‌ను సందర్శించారు. అనంతరం ముద్దనూరు మండల అంగన్వాడి వర్కర్స్ మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించారు. క్రమం తప్పకుండాఏపీపీలతో ఫ్రీ స్కూల్ హాజరు నమోదు చేయాలని తెలిపారు.

# అవమానం భరించలేకనే పార్టీ మారుతున్న మాజీ ఆర్టీసి చైర్మెన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి



మైదుకూరు మార్చి 19,ప్రభాతవార్త : అవమానం భరించలేకనే పార్టీ మారుతున్నానని రెడ్యం వెంకట సుబ్బారెడ్డి అన్నారు. ఎంపి వైయస్. అవినాష్ రెడ్డి,ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి సమక్షంలో డిసియల్ కల్యాణ మండపంలో రెడ్యం వెంకటసుబ్బారెడ్డి వారి సోదరులతో పాటు భారీ అనుచరవర్గంతో మంగశవారం వైయస్సార్ కాంగ్రేస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా రెడ్యం వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించినప్పటి నుండి 42 సంవత్సరాలు ఎన్ని ఒడిదుడుకులు ఎదురైన లెక్కచేయకుండా టిడిపి పార్టీ జెండాను దించకుండా నేటికి కూడా తన భుజాల మీద మోస్తూ, నీతి,నిజాయతితో పార్టీకోసం కష్టపడ్డ నన్ను ఈ రోజు డబ్బు సంచులకు ఆశపడి 18నెలల నుండి స్థానిక టిడిపి అభ్యర్ది పుట్టా సుధాకర్ యాదవ్ మాటలునమ్మి,నన్ను పార్టీకి దూరం పెట్టిన కారణంగా నేను ఈరోజు వైయస్సార్ కాంగ్రేస్ పార్టీలో చేరడం జరుగిందన్నారు,దర్మం ,నీతి,నిజాయితీ ఒక వైపు,డబ్బు సంచులు ఒక వైపు త్రాచులో పెడితే డబ్బు సంచులే తూగాయి తప్ప నీతి,నిజాయితి తూగలేదన్నారు.నేను వైసిపిలో ఎపదవి ఆశించలేదని,పాత వారి దగ్గర ఒక మెట్టు క్రిందకి దిగైనా అందరం కలిసి ఎంపి.అవినాష్ రెడ్డి,ఎమ్మెల్యే.రఘురామిరెడ్డి గెలుపుకు సహకరిస్థామని తెలిపారు.అనంతరము ఎమ్మెల్యే రఘురావిరెడ్డి మాట్లాడుతూ టిడిపి పార్టీ స్థాపించినప్పటనుండి ఇప్పటి వరకు ఒకే పార్టీలో ఉండి అహర్నిశలు పార్టీ కోసం కష్టపడిన వ్యక్తి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి అన్నారు,అలాంటి వ్యక్తిని ఈరోజు పార్టీ నుండి బయటికి ఒక టిడిపికే చెల్లిందన్నారు.సుబ్బారెడ్డినే మోసం చేసిన పార్టీ ఇంకేవరినైన మోసం చేయడం పెద్ద లెక్క కాదన్నారు.రెడ్యం వెంకటసుబ్బారెడ్డిని మనసూర్థిగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నామన్నారు.ఇచ్చిన మాట ప్రకారం అన్ని వర్గాలకు సమన్యాయం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు.కావున అన్ని పథకాలు కోనసాగాలంటే జగన్మోహన్‌రెడ్డిని మరోక్కసారి ఆశీర్వదించాలని కోరారు.వైయస్. అవినాష్ రెడ్డి మాట్లాడుతూ తండ్రిని మించిన తనయుడనిపించుకున్న42సంవత్సరముల రాజకీయ అనుభవం కలిగిన వెంకట సుబ్బారెడ్డి అన్న వారి కుటుంబ సభ్యులు వందలాది మంది అనుచరులను వైయస్సార్ కాంగ్రేస్ పార్టీలోకి మనస్పూర్తిగా ఆహ్వానిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహదారులు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి,నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగారెడ్డి,ఎమ్మెల్సీరమేష్ యాదవ్,సంబటూరు ప్రసాద్ రెడ్డి,శ్రీమన్నారాయణరెడ్డి,మఠం ఎంపిపి వీరనారాయణరెడ్డి,చాపాడు ఎంపిపి లక్షుమయ్య, కానాలజయచంద్రారెడ్డి, పలువురు న ర్పంచులు, ఎంపిటీసీలు, వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుత్తా సమక్షంలో పలువురు టీడీపీలో చేరిక



కమలాపురం, మార్చి 19, ప్రభాతవార్త: కమలాపురం నగర పంచాయతీలో మూడు రోడ్ల కూడలి వద్ద డా.వెంకటరెడ్డి కుమారుడు డా.సునీల్‌రెడ్డి మరియు బీసీ మురళీ ఆధ్వర్యంలో 15 కుటుంబాలు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి, యువ నాయకుడు పుత్తా చైతన్య రెడ్డి సమక్షంలో తెదేపాలో చేరారు. ఈ కార్యక్రమంలో తెదేపా శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా రాంప్రసాద్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



లక్కిరెడ్డిపల్లె,మార్చి 19,ప్రభాతవార్త: రాయిచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి మడ్డిపల్లి రాంప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం లక్కిరెడ్డిపల్లె లో మాజీ ఎంపీటీసీ మదన్మోహన్ పారిపుల్లి ఆధ్వర్యంలో 20 కేజీల కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే కాలంలో తెలుగుదేశంపార్టీ అధికరంలోకి వస్తుందని రాంప్రసాద్ రెడ్డి రాయిచోటి ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలుస్తాడని వారన్నారు.ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేసి రాంప్రాసద్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ డాక్టర్ సంఘం కార్యదర్శి కెపి నాయక్ ముక్తార్ నసీరుద్దీన్ మసూద్ సుదర్శన్ బాబు మండల రామాంజనేయులు జెకె టైలర్ ఆలీ ఓబులేష్ యాదవ్ అంజాద్ బాషా వీరంబల్లి కృష్ణ బషీర్ మల్లికార్జున వెంకటరామరాజు ఎం వెంకటరామరాజు హరి మసూద్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## భార్య హత్య కేసులో భర్తకు రిమాండ్



లక్కిరెడ్డిపల్లె,మార్చి 19,ప్రభృాతవార్త: మండలంలోని కురు నూతల పంచాయతీలోని బమ్మెపల్లిఆదివారం గ్రామంలో తెల్లవారుజామున యెగానంద రెడ్డి తను భార్య రవణమ్మను తెల్లవారుజామున సునీత పీక నులిమి హత్య చేసిన విషయం విధితమే అయితే నిందితుడు యోగానంద రెడ్డిని మంగళవారం కేసు నమోదు చేసి రిమ్యాండ్కు పంపుతున్నట్లు సిఐ జీవన్ గంగరాజు బాబు ఎస్సై విష్ణువర్దన్లు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి

### డీసీసీ ప్రధాన కార్యదర్శి రమణమ్మ



పీలేరు, మార్చి 19 ప్రభాతవార్తః కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ, మహిళలకు పెద్ద ఎత్తున వరాలు ప్రకటించారు. ప్రతి కుటుంబంలో మహిళకు సంవత్సరానికి రూ.లక్ష ప్రకటించారు. ఉద్యోగాల్లో కూడా 50 శాతం రిజర్వేషన్లు మహిళలకు ప్రకటించారు.ప్రతి జిల్లాలో సావిత్రిబాయి పూలే హాస్టల్ సౌకర్యం దేశవ్యాప్తంగా హామీ ఇవ్వడం జరిగింది. మహిళలు ఆర్థికంగా ఎదడగం కోసం అంగన్‌వాడీ , ఆశ కార్యకర్తల కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకంగా జీతాలు పెంచి వారికి ఉపయోగపడే విధంగా సమాన పనికి సమానవేతనం ఇస్తామని హామి ఇవ్వడం జరిగింది. ఈపథకాలన్నీ మనమందరం ప్రజల దష్టికి తీసుకుని పోవాలన్నారు. ఇందిరమ్మ అభయహస్తం పథకం కింద ప్రతినెల పేద కుటుంబానికి రూ.5వేలు, న్యాయ పథకం ద్వారా నెలకు రూ.6వేలు ప్రకటించడం జరిగింది. సంవత్సరానికి రూ.72వేలురాష్ట్రంలో అధికారంలోకి రాకపోయినా కూడా కేంద్రంలో అధికారంలోకి వస్తే ఈపథకం వర్తిస్తుంది. గ్యాస్ సిలిండర్ రూ.500, రైతులకు రూ.3లక్షలు రుణమాఫీ, ప్రత్యేక హోదా మీద తొలి సంతకం, ఈపథకాలన్నీ ప్రజల దష్టికి తీసుకెళ్లి ప్రజల్ని చైతన్యపరచాలని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి శాయశక్తులా ప్రయత్నిద్దామని మన అజెండా ఒక్కటేరాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మనందరి లక్ష్యం అందుకోసమే పనిచేద్దాం

## ఏపీకి ప్రత్యేక హోదాపైనే రాహుల్ గాంధీ తొలి సంతకం

- రాజంపేట పార్లమెంటరీ కాంగ్రెస్ నాయకుడు గాజుల భాస్కర్



రాయచోటి గ్రామీణ, మార్చి 19, ప్రభాతవార్త: ఏపీకి ప్రత్యేక హోదాపైనే రాహుల్ గాంధీ తొలి సంతకం పెడతారని రాజంపేట పార్లమెంటరీ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గాజుల భాస్కర్ అన్నారు. బీజేపీని నిలదీసి ప్రత్యేక హోదా సాధించలేని బాబు, జగన్, పవన్‌లు ఆంధ్ర రాష్ట్రానికి ఈ దినం వరకు కూడా రాజధాని చూపించలేని వారు బీజేపీ కనుసన్నల్లో పని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ వలన కక్ష సాధింపు తప్ప ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధి జరిగింది ఏమిటో మీరే చెప్పాలని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు నెలకు రూ.5వేలు, వంట గ్యాస్ రూ.500, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర, వికలాంగులకు రూ.5వేలు, వితంతువులకు రూ.4వేలు పెన్షన్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలు ఒక్క సారి ఆలోచించి రాహుల్ గాంధీని ప్రధానిని చేసి దేశాన్ని మోదీ కబంధ హస్తాల్లోంచి రక్షించాలని గాజుల భాస్కర్ ప్రజలను కోరారు.

## శ్రీ రామ మందిరంకు భూమిపూజ

ముద్దనూరు, మార్చి 19, ప్రభాతవార్త: ముద్దనూరు పాత వీధిలో వెలసిన నూతన శ్రీ కోదండ రామ స్వామి దేవస్థాణ ఆలయ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాన్ని నేడు నిర్వహిస్తున్నారు. కావున ప్రజలు ఈ కార్యక్రమంలోప్రజలు పాల్గొనవలంసిందిగా, బుధవారం ఉదయం 9:45నిమిషాలకు ఈ కార్యక్రమం జరుగుతుందని, భక్తాదులు ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. ఈ భూమిపూజ కార్యక్రమ పనులనుఎండోమెంట్ ఏఈ విశ్వనాధరెడ్డి, డిప్యూటి తహసీల్దార్ సుధీర్ యాదవ్, తుమ్మలూరు రాజగోపాల్ రెడ్డిలు పాల్గొని పనులను పరిశీలించారు.



# భయానికి లొంగరా లేక కాసులకు లొంగారా

## టాస్క్‌ఫోర్స్ పోలీసులకు తిప్పలు ... నీళ్లు నమ్ములతున్న సీఐ



:రైల్వేకోడూరు,అర్బన్,మార్చి 19,ప్రభాతవార్త: టాస్క్‌ఫోర్స్ పోలీసులంటే అక్రమార్కులకు,స్మగ్లర్లకు,ఎర్రచందనం దోపిడి దొంగలకు హడల్.అయితే ప్రస్తుత పరిస్థితుల్లో సీన్ రివర్స్ అయింది.స్మగ్లర్లను చూస్తే నేరస్తులని తెలిస్తే,వారిపై ఎగిరి గంతేసే టాస్క్‌ఫోర్స్ పోలీసులు వారిని చూస్తేనే వణికిపోతున్నట్లు తెలుస్తుంది.ఎక్కడోకాదు సోమవారం రాత్రి ఎర్రచందనం స్మగ్లర్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు వెంటాడి అరెస్టు చేసి,దేహశుద్ధి చేసి,వారిని అదుపులో ఉంచుకున్నట్లు తెలిసింది.అయితే వారిని అదుపులోకి తీసుకుని అరగంట కాకముందే వారికి వచ్చిన ఏమాత్రము తెలియదు గాని,కఠినంగా వ్యవహరించాల్సిన టాస్క్‌ఫోర్స్ పోలీసులే గడగడ వణికి,నిందుతులను నాయకులకు లాంచనంగా అప్పజెప్పినట్లు తెలిసింది.ఈ విషయాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఎంతో గోప్యంగా ఉంచుకోవాలన్న గుట్టురట్టయింది దీంతో చేసేదేమిలేక సంబంధిత సిఐ విలేకరులు అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పలేక నీల్లు నమలాల్సి వచ్చింది.దీన్ని బట్టి చూస్తే టాస్క్‌ఫోర్స్ పోలీసులు సీను రివర్స్ అయినట్లు కనపడుతుంది.వీరు తీరు చూస్తుంటే నాయకులు భయానికి లొంగరా లేక కాసులకు లొంగారా కోడూరు పట్టణ ప్రజలలో చర్చి నియాంశంగా ఉన్నట్లు తెలుస్తుంది.

